IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

https://epaper.suryavastavam.com

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.com

గురువారం | 13 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 9

పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



"మన మినిస్టార్"




## ఏపీలో చంద్రోదయం

# కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

- సిఎంగా చంద్రబాబు ప్రమాణం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు
- కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు







విజయవాడ,జూన్ 12 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళ్‌సై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు.

ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా), ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు.

# సంపాదకీయం

## బాల కార్మిక దినోత్సవం. జరుపుకుందాం.... నేటి నుండి.... చదువుల కర్మాగారంలో

14ఏళ్ల నిర్బంధ విద్యకు కట్టుబడి ఉందాం.
భారమైనా సరే........బంగారు భవితను మన బాలలకు అందిద్దాం.
"నేటి బాలలే రేపటి పౌరులు"

కష్టజీవులుగా,పిలువబడే నిత్యం కూలీలు కార్మికులే.ఆ కార్మికులు పొట్ట గడవక, వెట్టి చాకిరి చేయడం,సరైన విద్యార్హత సంపాదించుకోకపోవడం వలనే కదా.అలాంటి కార్మికులు బాలలే అయితే దేశానికి పట్టుగొమ్మలు , బానిసలుగా మిగిలిపోతారు. కన్నబిడ్డ ని,కఠినంగా నాన్న ,అమ్మ తో సహా వదిలేస్తే నానా పాట్లు పడి, అనారోగ్యం తెచ్చుకునే వరకూ కష్టపడి పెంచుతుంది అమ్మ.అమ్మ కష్టం చూడలేని, బలపం, పలక, పుస్తకం ,కలంపట్టుకోవలసినబాల్యం ,కర్మాగారాలలో , పనిముట్లు పట్టుకొని కూలి కోసం ఎదురు చూస్తోంది. నాగరికత అంచెలంచెలుగా అభివృద్ధి చెందినా,కూలీ లేని కర్మాగారాల నడక సాగేనా. నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం తో, ఎంతోమందిబాలలనుతిరిగిబడిలోచేర్చి,విద్యావంతులును చేయడం ఉద్యమం లా కొనసాగితే, ఎందరో బాలకార్మికులను విద్యావంతులను చేయవచ్చు . సమాజంలో విద్యావశ్యకతను తెలియజేసే బృందాలు సమూహాలుగా ఏర్పడి, బాలకార్మికులను చైతన్యవంతులను చేయాలి.బడిబాట పట్టే ప్రయత్నం చేసే కార్యక్రమాలు చేపట్టాలి.ప్రాంతాలవారీగా బాల కార్మికులను గుర్తించి విద్యా బుద్ధులు నేర్పాలి.సమాజహితం కోసం ప్రతి వ్యక్తి సంఘటితంగా , కర్తవ్యం గా , దీక్ష తో బాలకార్మికులను , రేపటి పౌరులు గా తీర్చిదిద్ద గలగాలి.

పంచాగ్నుల.కృష్ణవేణి
తెలుగు అధ్యాపకురాలు
పర్వతనేని బ్రహ్మ య్య
సిద్ధార్థ జూనియర్ కళాశాల
విజయవాడ



# ఢిల్లీలో నీటి ట్యాంకర్ల మాఫియా

## అధికారుల అలసత్వంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ జూన్ 12 (సూర్య వాస్తవం) : దేశ రాజధాని నగరం దిల్లీ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ట్యాంకర్ మాఫియా కట్టడికి, నీటి వృథాను అరికట్టడానికి ఆప్ నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులుజలాలు విడుదల కోరుతూ అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ట్యాంకర్ మాఫియా విస్తృతంగా కనిపిస్తోంది. ఆ నీటినంతా ఆ మాఫియా మింగేసింది. నీరు వృథా అవుతోంది. దానిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తోన్న నీరు ఎటుపోతోంది? ప్రజలు బాధపడుతున్నారు. మీడియాలో ఆ దృశ్యాలను మేం చూస్తున్నాం. వేసవిలో నీటి ఎద్దడి పదేపదే ఎదురవుతుంటే.. వృథాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?' అని ప్రశ్నించింది. కోర్టుముందు ఎందుకు అసత్య ప్రకటనలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే.. ఆ పని పోలీసులకు అప్పగిస్తామని వ్యాఖ్యానించింది. దీనిపై దిల్లీ తరఫు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపించారు. నీటి వృథా కట్టడికి తీసుకుంటున్న చర్యలను వెల్లడించిన ఆయన.. వాటిపై ఒక అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆ దిశగా వెంటనే నివేదికను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నారంటూ ఈ సందర్భంగా హిమాచల్ ప్రభుత్వాన్ని కూడా మందలించింది. అలాగే విచారణను గురువారానికి వాయిదా వేసింది. హరియాణా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ దిల్లీ ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్దికాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. హరియాణా, యూపీ, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనపు నీటిని విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. రాష్ట్రం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వేళ దిల్లీలో నిర్మాణ ప్రదేశాల్లో నీటి వినియోగం, వాహనాలను కడగడం వంటి వాటిపై ప్రభుత్వం నిషేధించింది. నీటిని వృథా చేసిన వారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

## సీఎం చంద్రబాబు పేషీలోకి తొలి అధికారి..



అమరావతి జూన్ 12 (సూర్య వాస్తవం) : ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీగా జలుమూరు వాసి ముద్దాడ రవిచంద్ర నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం సవిరిగాం గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రకు అరుదైన అవకాశం లభించింది. ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీగా మరియు సీఎంఓ కార్యాలయం చీఫ్ గా నియమించారు. ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు పదవి స్వీకారం అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరిస్తారు. ఈ క్రమంలో సవిరిగాం వాసికి అరుదైన అవకాశం రావడంతో స్థానిక గ్రామంతో పాటు నరసన్నపేటలో పలువురు అభినందనలు తెలియజేశారు.

# కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం

## -కువైట్ మృతుల కుటుంబాలకు మోడీ సంతాపం



కువైట్,జూన్ 12 (సూర్య వాస్తవం) : కువైట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలో మంటలు చెలరేగడంతో 43 మంది సజీవ దహనమయ్యారు. మృతుల్లో 10 మంది మరణించగా.. వారిలో ఐదుగురు భారతీయులు ఉండగా.. వారంతా కేరళకు చెందినవారుగా తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. కువైట్ లోని అహ్మదీ గవర్నరేట్ లోని మంగాఫ్ బ్లాక్ లో 6 అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. నివేదికల ప్రకారం మృతుల్లో ఐదుగురు మలయాళీలు ఉన్నారు. మరో 40 మంది గాయపడ్డారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు లేబర్ క్యాంపులోని కింది అంతస్తులోని ఒక వంటగదిలో మంటలు చెలరేగాయి. అవి క్రమంగా అపార్ట్మెంట్ లోని అన్ని గదులకు వ్యాపించాయి. కొందరు ప్రాణాలను దక్కించుకునేందుకు అగ్నిప్రమాదాన్ని గమనించి బయటకు దూకడంతో మరణించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరికొందరు పొగ పీల్చడంతో, కాలిన గాయాలతో ఊపిరాడక మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడినవారు అదాన్, జాబర్, ముబారక్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం సంభవించిన భవనంలో ఎక్కువగా తమిళనాడు, కేరళ, ఉత్తర భారత ప్రజలు నివసిస్తున్నారు. కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "కువైట్ నగరంలో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరం. నా ఆలోచనలు తమ సన్నిహితులను, ప్రియమైన వారిని కోల్పోయిన వారందరిపై ఉన్నాయి. క్షతగాత్రులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. బాధితులకు సహాయం చేయడానికి అక్కడి అధికారులతో కలిసి పని చేస్తోంది" అని మోడీ చెప్పారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు శుభాకాంక్షలు

## టిడిపి అభిమాన నాయకుడు



మైదుకూరు, సూర్య వాస్తవం: పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయవాడ నందు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆదిరెడ్డిపల్లె పంచాయతీ ముదిరెడ్డి పల్లె సుగాలితండా నుండి అభినందనలు తెలియజేశారు. కాలువ గుర్రప్ప లెక్చరర్ ఆధ్వర్యంలో కొండరుసు నరసింహులు మూడే లాలె నాయక్ నంద్యాల చిన్నయ్య అడ్వకేట్ కానం వెంకట సుబ్బయ్య సాంబ మీడియా వారు అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే ఏలూరు పార్లమెంటు సభ్యులైనటువంటి పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేష్ ని గౌరవపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బాధ్యతలు స్వీకరించిన నిర్మలా సీతారామన్

## తొలి మహిళా ఆర్థిక మంత్రిగా రికార్డు

న్యూఢిల్లీ జూన్ 12 (సూర్య వాస్తవం) : నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థికమంత్రిగా మోడీ కెబినెట్‌లో మరోసారి చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో వరుసగా రెండోసారి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిమహిళగా నిర్మలా రికార్డుకెక్కారు. బుధవారం ఉదయం నార్త్ బ్లాక్‌కు చేరుకున్న ఆమెకు ఆర్థికశాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈరోజు ఆమె ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి ఆర్థికమంత్రిగా నిర్మలా వచ్చేనెలలో 2024-25బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, నిర్మలా 2014 మోడీ తొలిసారి ప్రధాని అయినప్పుడు ఆయన కేబినెట్‌లో పరిశ్రమలు, వాణిజ్యశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2017లో రక్షణశాఖ బాధ్యతలు చేపట్టారు. ఇక 2019లో మోడీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా నిర్మలాకు చోటు దక్కింది. ఇప్పుడు మూడోసారి మోడీ మంత్రివర్గంలో నిర్మలా ఆర్థికమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించారు.

# ఓట్ల కోసమే రామమందిరం నిర్మాణం

## -శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ జూన్ 12 (సూర్య వాస్తవం) : ఓట్ల కోసమే బీజేపీ ప్రభుత్వం రామమరందిరం నిర్మాణం చేస్తే.. అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలకు ప్రోత్సాహం ఇవ్వమని చెప్పకనే చెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పూణే జిల్లాలోని బారామతిలో శరద్ పవార్ మాట్లాడారు. ఆలయ రాజకీయాలను ఎలా సరిదిద్దగలరో అయోధ్య ప్రజలు చేతల్లో చూపించారని, బీజేపీని ఓడించి ఆలయ రాజకీయాలను సరిచేశారని వ్యాఖ్యానించారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో అయోధ్య ఆలయం ఉండే ఫైజాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి ఓటమి చెందిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 240 సీట్లకు పడిపోయిందని పవార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 60 సీట్లు తగ్గాయని, ఇది చాలా తక్కువ మెజార్టీ అని చెప్పారు. ఈ సీట్ల తగ్గుదలలో ఉత్తరప్రదేశ్ కీలక రాష్ట్రంగా మారిందని, ఇక్కడి ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారి పవార్ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తెలివైన వారని, ఆలయం పేరిట ఓట్లు అడుగుతున్నారని గ్రహించి వైఖరి మార్చుకున్నారని తెలిపారు. ఫలితంగా బీజేపీ ఓటమి చెందిందన్నారు.ఓట్లు అడిగేందుకు రామమందిరమే ఎన్నికల అజెండాగా అయోధ్య ఆలయాన్ని ఉపయోగించడాన్ని చూసి తాము భయపడ్డామని పేర్కొన్నారు. కానీ ప్రజలు రాజకీయాలనుచ మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించానన్నారు. అందుకే ప్రజలు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారన్నారు. దీంతో ఫైజాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

# రిషికేల్‌లో గైడ్‌లు, టూరిస్టుల మధ్య ఘర్షణ

## తెడ్డులతో కొట్టుకున్న ఇరువర్గాలు

రిషికేష్,జూన్ 12 (సూర్య వాస్తవం) :ఉత్తరాఖండ్‌లోని రిషికేష్ అంటే చాలా మంది పర్యాటకులకు గుర్తుకు వచ్చేది రాఫ్టింగ్. రాఫ్టింగ్ చేయాలనుకునే వారికి ఇది చాలా ఇష్టమైన ప్రదేశం. వర్షాకాలం మొదలైంది అంటే రాఫ్టింగ్ సీజన్ ప్రారంభమవుతుంది. దేశ నలుమూలల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చి ఇక్కడ రాఫ్టింగ్ చేస్తుంటారు. అయితే తరచూ ఇక్కడ జరిగే రాఫ్టింగ్‌లో చాలా రకాల సన్నివేశాలు చూస్తుంటాం. అయితే తాజాగా ఇక్కడ జరిగిన ఓ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రిషికేల్‌లో ఇటీవల కొంత మంది పర్యాటకులు, రాఫ్టింగ్ చేసే వారి మధ్య జరిగిన గొడవకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గొడవ జరిగిన వెంటనే అక్కడి స్థానికులు, పర్యాటకులు వెంటనే గుమిగూడారు. ఇటువంటి గొడవలు ఎన్ని జరిగినా కూడా ఈసారి బయటకు వచ్చిన వీడియో మరో స్థాయిలో ఉంది. ఇందులో పర్యాటకులు రాఫ్టింగ్ గైడ్ కు, పర్యాటకులకు గొడవ మొదలైంది. కొంచెం సేపటికి ఈ గొడవ కాస్త ఘర్షణకు దారితీసింది. తెడ్లతో పర్యాటకులపైకి వెళ్లి మరి గొడవకు దిగారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటనలో ఇద్దరినీ ఆపేందుకు అక్కడి స్థానికులు పెద్ద ఎత్తున గుమిగూడారు. వారిని ఆపేందుకు కూడా ప్రయత్నించారు. అయితే ఈ గొడవ డబ్బులు, లేదా అక్కడ భద్రత గురించి జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు సమాచారం.

# హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ప్రణాళికకు ఆమోదం

## ఆమోదం తెలిపిన ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి

న్యూఢిల్లీ జూన్ 12 (సూర్య వాస్తవం) : హమాస్, ఇజ్రాయెల్ మధ్య గత 8 నెలలుగా బీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పోరుకు ముగింపు పలకాలన్న ఉద్దేశంతో తెరపైకి తీసుకొచ్చిన కాల్పుల విరమణ ప్రణాళికకు ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి సోమవారం ఆమోదం తెలిపింది. అమెరికా ప్రతిపాదించినటువంటి ఈ తీర్మానానికి మండలిలోని 15 సభ్య దేశాల్లో 14 దేశాలు ఆమోదం తెలిపాయి. రష్యా మాత్రం ఓటింగ్ కు గైర్హాజరైంది. మూడు దశలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ లు తక్షణం అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఈ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత నెలలో ప్రకటించారు. కాల్పుల విరమణకు, యుద్ధానంతరం గాజా పాలనకు సంబంధించిన ప్రణాళికలకు మద్దతు కూడగట్టేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశం అయ్యారు. కాల్పుల విరమణ ప్రతిపాదన రావాల్సి ఉందని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం ఉందని అమెరికా చెబుతున్నది. అయితే, అందులోని పలు అంశాలను నెతన్యాహు బహిరంగంగానే వ్యతిరేకించారు. హమాస్ ను అంతమొందించడానికే తాము ఇప్పటికే కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. సంధి ప్రయత్నాలపై హమాస్ నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందనైతే రాలేదు. భద్రతా మండలి తాజా తీర్మానాన్ని ఆ ముఠా స్వాగతించింది. కాల్పుల విరమణ అమలవుతుందన్న భరోసా తమకు ఉండాలంటూ స్పష్టం చేసింది. కొన్ని అంశాలపై స్పష్టత కావాలని, ఈ పోరుకు శాశ్వత ముగింపు పలకాలని తెలిపింది. అమెరికా- ఇజ్రాయెలీ గూఢచర్య నెట్ వర్క్ ను తాము భగ్నం చేసినట్లు యెమెన్ లో హూతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. అయితే, కొద్దిరోజుల కిందట ఐక్య రాజ్య సమితి సిబ్బంది, దాతృత్వ సంస్థల సిబ్బందిని అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దక్షిణ గాజాలోని రఫాలో జరిగినటువంటి ఒక పేలుడులో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతిచెందారు. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షాలిత్ అపహరణలో కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది ఓ భవనంలో ఉన్నాడంటూ సమాచారం అందడంతో ఆ భవనాన్ని పేల్చివేసేందుకు నెతన్యాహు సేన సిద్ధమైంది. అయితే, వారి వద్ద ఉన్నటువంటి పేలుడు పదార్థాలు ముందుగానే పేలడంతో నలుగురు సైనికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# జూలై 4న బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు

## మేనిఫెస్టో విడుదల చేసిన హిందువులు

న్యూఢిల్లీ జూన్ 12 (సూర్య వాస్తవం) : జూలై 4న బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అక్కడున్న బ్రిటన్ హిందువులు భవిష్యత్తు ప్రభుత్వం కోసం తమ డిమాండ్లకు సంబంధించి మేనిఫెస్టోను విడుదల చేశారు. 32 పేజీల మేనిఫెస్టోను విడుదల చేయడం ఇదే మొదటి సారి. ఈ డిమాండ్లకు ఒప్పుకున్న వారికే ఓటు వేస్తామని వారు స్పష్టం చేశారు. ముసాయిదా మేనిఫెస్టోను 'హిందుస్ ఫర్ డెమోక్రసీ' సంయుక్తంగా విడుదల చేసింది. ఈ డిమాండ్లలో హిందువులపై ద్వేషాన్ని ఆపడం, దేవాలయాలను రక్షించడం వంటి అంశాలు ఉన్నాయి. 'హిందుస్ ఫర్ డెమోక్రసీ' అనేది కూడా ఉంది. ఇప్పటివరకు, కన్జర్వేటివ్ పార్టీకి చెందిన నలుగురు అభ్యర్థులు, బాబ్ బ్లాక్‌మన్, రాబర్ట్ బక్ల్యాండ్, రాహిష్ సింగ్, తెరాస విలియర్స్ ఈ మేనిఫెస్టోకు మద్దతు ఇచ్చారు. గతంలో ట్విట్టర్‌లో తన డిమాండ్లను పంచుకుంటూ.. రాబోయే ప్రభుత్వం నుంచి 'ఏడు డిమాండ్లు' కోరినట్లు సమూహం తెలిపింది. 2021 జనాభా లెక్కల ప్రకారం.. ఇంగ్లాండ్, వేల్స్‌లో హిందువుల సంఖ్య 1,0327,75గా ఉంది. ఇది మొత్తం ఆ దేశ జనాభాలో 1.7 శాతం. బ్రిటన్‌లో హిందూ మతం మూడవ అతిపెద్ద మతంగా అవతరించింది. ఇది క్రైస్తవం, ముస్లిం మతం తర్వాత మూడవ స్థానంలో ఉంది. చాలా మంది హిందువులు గ్రేటర్ లండన్, సౌత్ ఈస్ట్‌లో నివసిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని మరో మూడు దేశాల్లో హిందువుల జనాభా 50,000 కంటే తక్కువగా ఉంది. హిందువులు 19వ శతాబ్దం ప్రారంభం నుండి యునైటెడ్ కింగ్‌డమ్‌లో స్థిరపడటం ప్రారంభించారు. బ్రిటన్‌లోని హిందువులు ప్రజాస్వామ్యం కోసం బ్రిటిష్ ప్రభుత్వం నుండి ఈ క్రింది ఏడు ప్రతిజ్ఞలను సమిష్టిగా డిమాండ్ చేశారు.బ్రిటన్‌లోని హిందువులకు సంబంధించిన సమస్యలపై చట్టాలు చేసే ముందు హిందూ సంస్థలను సంప్రదించాలని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో పాటు పలు కీలక అంశాలు ప్రస్తావించారు. బ్రిటన్‌లో సేవలందించిన హిందూ సైనికుల స్మారక చిహ్నం, శ్మశానవాటికలను నిర్మించాలి. మరణించిన మూడు రోజులలోపు హిందూ దహన సంస్కారాలను అనుమతించడానికి కరోనర్ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# మధ్యప్రదేశ్‌లో కలరా కలకలం..

భింద్,జూన్ 12 (సూర్య వాస్తవం) : మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో కలరా వ్యాప్తి కలకలం రేపుతుంది. ఈ వ్యాధితో ఇద్దరు వృద్ధులు మరణించారు. 80 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారని ఆరోగ్య అధికారి బుధవారం తెలిపారు. జిల్లాలోని ఫూప్ టౌన్‌లోని వార్డు నంబర్ 5, 6, 7లో నీరు కలుషితం కావడంతో ఈ వ్యాధి వ్యాప్తి చెందిందని పేర్కొన్నారు. చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ , భింద్) శర్మ మీడియాతో మాట్లాడుతూ.. "నీటిలో ఇన్ఫెక్షన్ కారణంగా, కలరా వ్యాప్తికి సంబంధించిన కొన్ని కేసులు నమోదయ్యాయి, ఆ తర్వాత కొంతమంది రోగులు జిల్లా ఆసుపత్రిలో చేరారు. వారిలో కొంతమంది స్థానిక కమ్యూనిటీ హెల్త్‌లో చికిత్స పొందారు. ఇప్పటి వరకు మొత్తం 84 మంది రోగులు కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు. కలరాతో ఇద్దరు వృద్ధులు మరణించారు" అని సీఎంహెచ్‌వో తెలిపారు. నగరంలో ప్రస్తుతం తాగునీటి సరఫరాను బంద్ చేసి ఇతర మార్గాల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతంలోని ఇంటిని మొత్తం సర్వే చేసి మందులు, క్లోరిన్ మాత్రలు అందజేశాం.. నీటిని మరిగించిన తర్వాతే తాగాలని ప్రజలకు సూచించినట్లు చెప్పారు.

# జగ్గయ్యపేట నీటి ఎద్దడి పై పరిశీలించిన సిపిఐ పార్టీ బృందం



జగ్గయ్యపేట,సూర్య వాస్తవం : జగ్గయ్యపేట పట్టణంలో సుమారు 20 వేల ఇండ్లకు ప్రధాన మున్సిపల్ త్రాగు నీరు పాలేరు, కృష్ణా నదుల నుండి హెడ్ వాటర్ ద్వారా ప్రజలకు అందడం జరుగుతుంది. ఈ త్రాగు నీరు ఈ వేసవి ప్రారంభం నుండి పైపు లైన్ మరమ్మతులు, కరెంటు కోతలు, జనరేటర్ కి డీజిల్ లేక జగ్గయ్యపేట పట్టణంలో గల ఓవర్ హెడ్ ట్యాంకులు నింపక నీటి సమస్య తలెత్తుతుంది. జగ్గయ్యపేట పట్టణ త్రాగు నీటి సమస్యలు ఎక్కడెక్కడ తెలుతున్నాయోనని హెడ్ వాటర్ ట్యాంకులను, ముక్త్యాల కృష్ణా వాటర్ సప్లయి ప్రాంతాని సిపిఐ పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణానికి గతంలో రెండు పూటల మున్సిపల్ త్రాగు నీరు అందిందని, ప్రస్తుతం ఒక్కపూట మాత్రమే అరగంట నుండి గంటలోపే త్రాగు నీరుని మున్సిపల్ వారు ప్రజలకు సప్లయి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఒక్క పూట చేసే సప్లయి సైతం పైపు లైన్ మరమ్మతులని, కరెంటు లేదని, జనరేటర్ లకు డీజిల్ అందించకపోవడంతో ప్రజలకు సకాలంలో త్రాగు నీరు అందిచడం లేదని ఆయన విమర్శించారు. వేసవి దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలకు నీరు అందించడంలో మున్సిపల్ అధికారులు, పాలక పక్షం వైఫల్యం చెందారని, ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ ప్రతి పక్షం మాత్రం నోరు మెదపకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు. ఇప్పటికైన పట్టణ ప్రజలకు నిరాటంకంగా మున్సిపల్ త్రాగు నీరు అందించాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నీటి కోసం ఉద్యమిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన వీధులకే నీరు అందిలేకపోతుందని, మరి శివారు ప్రాంతాల పరిస్థితులు ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైన అధికారులు మొద్దు నిద్ర వీడి పట్టణ ప్రజలకు నిరంతరాయంగా మున్సిపల్ త్రాగు నీరు అందించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

-కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి



గుంటూరు, సూర్య.వాస్తవం: కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కలిశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో విజయం సాధించిన వెనిగండ్ల రామును ఆలింగనం చేసుకుంటూ ఆత్మీయ కేంద్ర మంత్రి చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. గుడివాడ స్థితిగతులను....కేంద్రమంత్రి చంద్రశేఖర్ కు రాము వివరించారు. గుడివాడ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే రాముకు చంద్రశేఖర్ హామి ఇచ్చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాననీ, ఏడాదిలో తన మార్కు అభివృద్ధి ఏంటో గుడివాడ ప్రజలకు ప్రోగ్రెస్ తో సహా చూపిస్తాను. గుడివాడ అభివృద్ధి మరియు ప్రజలకు మంచి చేయడంలో కులమత పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి అని రాము అన్నారు.




# అమరావతి
## గుంటూరు, ఉమ్మడి కృష్ణా

### ఊపిరి ఉన్నంత వరకు జగనన్నతోనే మా ప్రయాణం



జగ్గయ్యపేట, సూర్య వాస్తవం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి లోని వారి నివాసంలో కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి. ఈ సందర్భంగా వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు జగనన్నతోనే మా ప్రయాణం అని, మళ్లీ మీకు మంచి రోజులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జగనన్నకు తెలిపారు. అందుకు బదులుగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీ దంపతులకు నా అండదండలు ఉంటాయని ఆప్యాయంగా దగ్గరకు పిలిచి మరి తన ఆశీస్సులుతెలిపారు.

### బీజేపీ నుండి ఒకే ఒక్కడు



ధర్మవరం, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో బీజేపీ నుంచి ఒకే ఒక్కరికి అవకాశం దక్కింది. ఆయనే ధర్మవరం నుంచి గెలిచిన వై.సత్యకుమార్ యాదవ్. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ఒకప్పుడు పర్సనల్ సెక్రటరీగా పనిచేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వరకూ ఎదిగారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యదర్శిగానూ ఉన్నారు. మంత్రిగా ప్రమాణం చేశాక.. తాను ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు సత్యకుమార్. "సామాన్య కార్యకర్తలకు, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికిభారతీయ జనతా పార్టీలో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుంది. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే రాష్ట్ర క్యాబినెట్లో నాకు అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉంది.నాపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి, నన్ను ఆదరించిన ధర్మవరం ప్రజలకు రుణపడి ఉంటాను. వారు నాపై పెట్టిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను' అని ఆయన ట్వీట్ చేశారు.


## ప్రమాణస్వీకార వేదికపై ఆసక్తికర సన్నివేశం

**మెగా సోదరులతో కలిసి ప్రజలకు అభివాదం చేసిన ప్రధాని**



అమరావతీ, సూర్య వాస్తవం: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకార వేదికపై ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మెగా సోదరులను ప్రధాని నరేంద్ర మోదీ ఆప్యాయంగా పలకరించారు. ఆపై మెగస్టార్ ఓవైపు, పవర్ స్టార్ ను మరోవైపు నిలబెట్టుకుని సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేశారు. దీంతో మెగా అభిమానులు చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. వేదికపై ఆ ముగ్గురిని పక్కపక్కనే చూసి అభిమానులు చేసిన కరతాళ ధ్వనులతో సభా ప్రాంగణం మార్మోగింది. వేదికపై ప్రధాని మోదీతో నాన్న, బాబాయ్ లను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సంతోషంగా చూస్తుండడం వీడియోలో కనిపించింది. అంతకుముందు సీఎం, మంత్రుల ప్రమాణస్వీకారం పూర్తయ్యాక ప్రధాని నరేంద్ర మోదీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫొటోలకు ఫోజిచ్చారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పవన్ ను మోదీ అభినందించారు. ఆపై ప్రధాని మోదీని పవన్ కల్యాణ్ తన సోదరుడు చిరంజీవి వద్దకు తోడ్కొని వెళ్లారు. మెగా సోదరులు ఇద్దరినీ దగ్గరకు తీసుకున్న మోదీ.. వేదిక పైనుంచి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని సూపర్ స్టార్ రజనీకాంత్ వద్దకు తోడ్కొని వెళ్లారు. రజనీకాంత్ తో పాటు పక్కనే ఉన్న బాలకృష్ణను మోదీ పలకరించి, వారితో కరచాలనం చేశారు. తర్వాత ఒక్కొక్కరిగా వేదికపై ఉన్న ఎన్డీయే కూటమి నేతలను, కేంద్ర మంత్రులను, సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడులతో ప్రధాని నరేంద్ర మోదీ కరచాలనం చేశారు.

### ప్రమాణ స్వీకారం అనంతరం తిరుపతి వెళ్లిన బాబు కుటుంబం



అమరావతీ, సూర్య వాస్తవం: జూన్ 12 సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెళ్లారు. ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం మళ్లీ అమరావతి వస్తారు. సాయంత్రం 4.41 గంటలకు చాంబర్ లో సిఎం గా చంద్రబాబు బాధ్యతలుస్వీకరిస్తారు. బాధ్యతల స్వీకారం అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీల అమలుపై సంతకాలు చేస్తారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయనున్న సిఎం చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం పెట్టనున్న సిఎం. సామాజిక పింఛన్ ను రూ. 4000 వేలకు పెంచుతూ ఫైల్ పై మూడో సంతకం చేస్తారు. స్కిల్ సెన్సస్ ప్రక్రియ చేపట్టడం, అన్నా క్యాంటీన్ ల ఏర్పాటుపై చంద్రబాబు నాయుడు.సంతకాలు చేయనున్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా పర్యటన

## పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు: జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

తిరుపతి, జూన్ 12 (సూర్య వాస్తవం) : నేడు 13 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల, తిరుపతి పర్యటన నేపథ్యంలో పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని అధికారుల సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గారు ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తో కలిసి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలోఎస్పీ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం మొట్ట మొదటి సారిగా తిరుమల తిరుపతి పర్యటనకు రానున్నారని, నేటి బుధవారం రాత్రి 07.45 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన బయల్దేరి రాత్రి 8.50 గం.లకు తిరుమలకు చేరుకొని గాయత్రి నిలయం అతిథి గృహం నందు రాత్రి బస చేయనున్నారని, మరుసటి దినం ఉదయం 7.30 గం.లకు తిరుమల శ్రీవారి దర్శనానంతరం 9 గంటలకు తిరుమల నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ తదితరాల ఏర్పాటు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదు అని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ముందస్తు భద్రత లైజన్ లో భాగంగా కలెక్టర్ గారు ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి రేణిగుంట విమానాశ్రయం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమల చేరుకుని జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులతో కలిసి ముఖ్యమంత్రి బస చేయనున్న గాయత్రి నిలయం అతిథి గృహాన్ని, టెంపుల్ దర్శన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, శ్రీనివాస రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ కోచ్ మాబుసాబ్ కు లక్ష ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం

ఎమ్మిగనూరు జూన్ 12 (సూర్య వాస్తవం) : ఫుట్ బాల్ కోచ్ మాబుసాబ్ ఆరోగ్య పరిస్థితిపై చలించిపోయారు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన క్రీడాకారులు. గత నెల రోజులుగా న్యుమోనియాతో బాధపడుతున్న మాబుసాబ్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మిగనూరు ఫుట్ బాల్ క్లబ్ అసోసియేషన్ (జఈం) సభ్యులు కలిసి వైద్యం ఖర్చుల కోసం రూ.లక్ష ఐదు వేల నగదును ఆర్థిక సహాయంగా అందించి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా బాధిత కుటుంబానికి వై.ఎఫ్.ఎ క్రీడా సభ్యులు అండగా ఉంటామని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వై.ఎఫ్.సి క్రీడా సభ్యులు విక్రమ్, పెద్ద ఈరన్న, ప్రసాద్, వీరేష్, ముని, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, హనీఫ్, కర్ణకార్ రెడ్డి, శ్రీరాములు, సిజి ఈరన్న, విజయ్, చాంద్, లతీఫ్, నరసింహారాజులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీలలో తై బజార్ నిలిపియాలి



కోరుట్ల, జూన్ 12 (సూర్య వాస్తవం) : కోరుట్ల మున్సిపాలిటీలో తై బజార్ నిలిపివేయాలని నేషనల్ హాకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు తై బజార్ టెండరు నిర్వహిస్తూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు... గత ఏప్రిల్ మాసంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ కోర్టు తీర్పు రాకముందే వసూళ్లకు దిగడం బాధాకరమన్నారు.. ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చేవరకు వసూలు నిలిపివేసి చిరు వ్యాపారులకు ఆదుకోవాలని ఆయన కోరారు.. ఎవరైనా ఒత్తిడి చేస్తే చిరు వ్యాపారస్తులు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసవ్విర్, సంఘం సభ్యులు మారు హనుమక్క, బాలక్క, అందే లక్ష్మి,మల్లవ్వ, అలువాల లక్ష్మి, గంగాధర్, ముజీబ్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

### –సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని



నందికొట్కూర్ జూన్ 12 (సూర్య వాస్తవం) : బాల బాలికలు ఏ విధమైన పనిలో ఉండరాదని బడిలో ఉండాలని, బాల బాలికలచే పనులు చేయించరాదని పని చేయించిన తల్లిదండ్రులు పనిలో పెట్టుకున్న యజమానులు చట్ట ప్రకారం శిక్షించబడతారని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రియదర్శిని జూనియర్ సివిల్ జడ్జిలు దివ్య అన్నారు. బుధవారం నందికొట్కూర్ పట్టణం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరాముడు ఆధ్వర్యంలో నందు బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరినైనా బాల కార్మికులను పనిలో గాని, ప్రమాద భరిత రంగాల్లో గానీ పెట్టుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాలలతో, బాలల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతినిధులు రాష్ట్రంలో బాల కార్మికుల లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంగన్‌వాడీ, సచివాలయం, కార్మికశాఖ, పోలీసుశాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూశాఖల భాగస్వామ్యంతో పూర్తిస్థాయిలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని సూచించారు, అదేవిధంగా పర్యావరణం పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు వాయు కాలుష్యం నీటి కాలుష్యం వివిధ రకాల కాలుష్యం నివారణ పై పొల్యూషన్ అధికారులు అవగాహన కల్పించాలని వారికి సూచించారు ఈనెల 29వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రఘునాథరెడ్డి రహింతుల్లా వెంకటేశ్వర్లు కేశాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిగా చంద్ర బాబు ప్రమాణం పట్ల సంబరాలు

### గోషామాయిల్ నియోజవర్గం లో పండుగ వాతావరణం



హైదరాబాద్ జూన్ 12 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టిడిపి నాలుగోసారి ఘన విజయం గా ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేస్తున్న అభివృద్ధి నాయకుడు నారా చంద్రబాబునాయుడు మరియు మహాకూటమి బిజెపికి మరియు పవన్ కళ్యాణ్ ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలందరి తరపున గోషామహల్ సీనియర్ నాయకులు రామ్ నారాయణ యాదవ్, ఊర్మిళా దేవి సింగ్, కేడీ దినేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి రంగులు చల్లుకొని స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసారు. తెలుపుతూ ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం సైకిల్ ఫుల్ స్పీడ్ గా వైయస్సార్ సిపి పార్టీకి క్లీన్ స్విఫ్ చేసిన తెలుగుదేశం పార్టీ ప్రజలే, అదే విధంగా రాబోయే సమయంలో తెలంగాణలో కూడా తెలుగుదేశం జెండా తెలంగాణ అడ్డా అని నినాదంతో తెలంగాణ తెలుగుదేశం గోషామయిల్ నియోజకవర్గం లో ఎన్టీఆర్ రామకృష్ణ థియేటర్ ఎదురుంగా నాయకులు సంబరాలు చేశారు ఈ కార్యక్రమం లో గోషామహల్ సీనియర్ నాయకులు రామ్ నారాయణ యాదవ్, ఊర్మిళా దేవి సింగ్, కేడీ దినేష్, ఎ అనిల్, వాసు శ్రీనివాస్, ఘన్ శ్యామ్ భాటి, జె మహేష్ బాబు, జయరాజ్ యాదవ్, అజీజ్ ఖాన్, వినోద్ కుమార్, సోమశేఖర్ కుర్మా, ఆనంద్ ఆండెకర్, ఆనంద్ సింగ్, సంతోష్ సింగ్, అమర్నాథ్ సింగ్, నర్సింగ్ ప్రసాద్, రాజు ముదిరాజ్, సాంబశివ ముదిరాజ్, వెంకటేష్, సరస్వతి బాయ్, తులసి బాయ్, మహమ్మద్ రఫీక్, రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి : శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ జూన్ 12 (సూర్య వాస్తవం) : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం కు అత్యంత ప్రాధాన్యత నిస్తోందని శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణం లో షాషాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమం లో బాగంగా పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్ లు పంపిణీ కార్యక్రమం లో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తో కలిసి ఉచిత ఉచితంగా యూనిఫాం,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్ లు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని మంచి ఆలోచన తో,సంకల్పం తో అమ్మ ఆదర్శ పాఠశాలల. కమిటీ ల ద్వారా వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ లు,త్రాగు నీరు,రిపేర్ లు,డ్యూయల్ డెస్క్ లు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్ ను దృష్టి లో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టడం నిశ్శబ్ద విప్లవం గా అభివర్ణించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మహిళా సంఘాల వి. ఓ.లు ద్వారా దుస్తులు కుట్టి విద్యార్థినీ,విద్యార్థులకు యూనిఫాం అందించడం పట్ల వారిని అభినందించారు. బడి ప్రారంభం రోజునేవిద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టడం అద్భుతమని కొనియాడారు. ఇంకా రాష్ట్రం ప్రభుత్వం ద్వారా అద్భుతాలు జరగబోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత నిర్వీర్యం చెందారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలపై దృష్టి పెట్టిందని,భవిష్యత్ తరాలు బాగుండాలని కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతుందన్నారు. ఉపాధ్యాయులు నూతన పద్ధతులతో విద్యార్థులకు పాఠ్య బోధన అందించాలని అన్నారు. విద్యా రంగం లో రాష్ట్రం ను దేశం లోనే ప్రథమ స్థానం లో ఉంచేందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు విద్యా తో పాటు, క్రీడలలో పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలు ఉపయోగించుకొని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులతో పోటీ ప్రపంచంలో టాపర్స్ గా నిలువాలని అన్నారు.

## కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న టిడిపి



తుగ్గలి జూన్ 12 (సూర్య వాస్తవం) : రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో టీడీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని పలువురు వైసిపి నాయకులు తెలియజేస్తున్నారు. బుధవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల దిగువ చింతల కొండ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ జెండా కర్రను తొలగించి,శిలాఫలకం ధ్వంసం చేసేందుకు కొందరు టీడీపీ వర్గీయులు ప్రయత్నించారని వైసిపి నాయకులు తెలియజేశారు. శిలాఫలకం మీద ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చిత్రాలను రాళ్లతో రుద్ది ఫోటోలను తొలగించడానికి ప్రయత్నించారని వారు తెలియజేశారు. ఈ విషయమై వైస్సార్సీపీ నాయకులు పోలీసులకు సమాచారాన్ని అందించినట్లు వారు తెలియజేశారు.

## టెన్నిస్ కోర్ట్ ను ప్రారంభించిన –జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

రాజన్న జూన్ 12 (సూర్య వాస్తవం) : రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఫ్లెడ్ లైట్స్ వెలుగులతో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్ట్ ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో పని చేస్తున్న అధికారుల సిబ్బంది సంక్షేమనికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు , సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటానికి ఈ టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు. నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వారి పిల్లల కోసం ఫ్లెడ్ లైట్స్ ల వెలుగులతో అందుబాటులోకి తీసుకవచ్చిన అత్యాధునిక టెన్నిస్ కోర్టు ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. పోలీసులు ఈదే స్ఫూర్తిని ప్రొఫెషన్ లోనూ చూపించాలి అన్నారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయని, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫ్లెడ్ లైట్స్ ల వెలుగులతో అత్యాధునిక టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకవచ్చిన జిల్లా ఎస్పీ అధికారులు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి తరగతుల ప్రారంభం

బేతంచర్ల, జూన్ 12 (సూర్య వాస్తవం) : నేటి నుంచి తరగతుల ప్రారంభమవుతున్నాయని తప్పకుండా తరగతలకు హాజరుకావాలని ఏ.పీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ మరియదాసు ఒక ప్రకటన తెలియజేశారు. ఆరవ తరగతిలో సీటు వచ్చిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకుని తరగతులకు హాజరుకావాలని అదేవిధంగా ఇంటర్ చదివే విద్యార్థులు సైతం తప్పకుండా తరగతులు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతుల జాబితా ప్రదర్శన

బేతంచర్ల, జూన్ 12 (సూర్య వాస్తవం) : 2023 కరువు జాబితాలో రైతుల పేర్లు ఉండి కూడా డబ్బు పడని రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రంలో ఉంచడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు తమ యొక్క ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ పొలం పాస్ బుక్ జిరాక్స్‌తో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు జోన్ 14 తేదీలోపు అందించాలని తెలియజేశారు.

## ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలి

### –కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

కోరుట్ల, జూన్ 12 (సూర్య వాస్తవం) : ఆహారం పదార్థాల తయారీలో జాగ్రత్తలు పాటించి, వినియోగదారులకు సురక్షితమైన ఆహారం అందించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు.. బుధవారం పట్టణంలోని రెస్టారెంట్లు,స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత పాటించని, మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎక్కువ మంది ప్రజలు స్వీట్ వెండర్స్ ద్వారా ఫాస్ట్ ఫుడ్స్ కొనుగోలు చేస్తున్నారన్నారు.. వంటకాల విషయంలో పరిశుభ్రత, జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితమైన ఆహారాన్ని అందించాలన్నారు. పట్టణంలో స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలన్నారు.. సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు.. ఆ పరిశుభ్రత ఆ జాగ్రత్తగా ఉన్నట్లు గుర్తిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు.. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ తనిఖీ లలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు...

## నందికొట్కూరు పట్టణంలో రోడ్డు ప్రమాదం

నందికొట్కూర్ జూన్ 12 (సూర్య వాస్తవం) : నందికొట్కూరు పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉదయం రోడ్డు ప్రమాదం చోటు బుధవారం చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాళ్ల లోడుతో కర్నూల్ కి వెళ్తున్న ట్రాక్టర్, కోళ్ల సరఫరా చేసే బొలెరో వాహనం కర్నూల్ నుండి నందికొట్కూరు కు వస్తున్న బొలెరో వాహనం టైరు పేలడంతో రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా పడిన ట్రాక్టర్, బొలెరో వాహనాలను తొలగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# అపార్ట్‌మెంట్‌లలో స్కూల్ ను నడుపుతున్న భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలి

- పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలిలి
- సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల
- నగరంలో విచ్చలవిడిగా పాఠశాలలకు అనుమతులు ఇచ్చిన డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి

లిఅనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్‌లలో నడుపుతున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని బుధవారం నాడు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల దగ్గర ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ అనంతపురం నగరంలో అపార్ట్మెంట్లలో విద్య సంస్థలు నడుపుతున్న భాష్యం స్కూల్లో సీట్ చేయాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ బిల్డింగ్లలో నడుపుతున్న వాటికి గ్రౌండ్ లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇష్టానుసారంగా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేస్తున్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. భాష్యం పాఠశాలలో పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ






నిబంధన తుంగలో తొక్కుతూ రకరకాల కోర్సులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్టుకు ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యాసంస్థల వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసిన చూసీచూడనట్టు వివరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారుల పైన మండిపడ్డారు.. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టికను నగరంలో ఏ విద్యాసంస్థలు పాటించకుండా ఆ ఫీజు పట్టికను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు ..సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్ ను వెంటనే సీట్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంతు రాయుడు వంశీ మంజునాథ్ ఉమా మహేష్ హరికృష్ణ హర్ష శేఖర్ రారాజు ఆనంద్ నిశాంత్ కార్తీక్ యశ్వంత్ కుమార్ అభి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

## -రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టిడిపి శ్రేణులు వెంకట్రామిరెడ్డి

పులివెందుల రూరల్, సూర్య వాస్తవం : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో బిసి కాలనీలో టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి మంచినీటిని వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బ్రాహ్మణపల్లి లో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ పూర్తిగా మరమ్మత్తులకు నోచుకొక ప్రజలకు మంచినీటి సౌకర్యార్థం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నటువంటి కాలనీ వాసులకు తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి చొరవ తీసుకొని 52,000 ఖర్చుతో మరమ్మత్తులు నిర్వహించి కాలనీ వాసులకు మంచినీరు అందేలా చర్యలు చేపట్టి నేడు వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించి మంచినీటిని కాలనీవాసులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ బుధవారం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణాలు చేపడుతున్న నేపథ్యంలో వరుణదేవుడు వాన జల్లుల రూపంలో అక్షింతలు చల్లి ఆశీర్వదించారని, రానున్న రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెంది సకాలంలో వర్షాలు కురిసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపే విధంగా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తాదని, అదేవిధంగా పులివెందుల మున్సిపాలిటీలో బీటెక్ రవి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో మరియు అధికారులను సమన్వయ పరచుకుని అభివృద్ధి పరుగులు తీయడం ఏటువంటి సందేహము లేదు అని ధీమా వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా కాలనీవాసులు వెంకటరామిరెడ్డికి విశాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి బీసీ కాలనీ ప్రజలు టిడిపి శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుంది

## – బాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు

పులివెందుల అర్బన్, సూర్య వాస్తవం: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా పరిపాలన కొనసాగుతుందని పులివెందుల టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా పులివెందులలోని తదేప శ్రేణులు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, జోగిరెడ్డి ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి పూల గళ్ళ సర్కిల్ వద్దకు చేరుకొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం తెలుగు తమ్ముళ్లు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు బీటెక్ రవి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి చంద్రబాబుకు పట్టం కట్టారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యమని రాష్ట్ర ప్రజలు భావించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు ప్రముఖ పాత్ర వహించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా, సంపూర్ణ సహకారం ఉ



ంటుందని, కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రాభివృద్ధి పరుగులు తీయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి సిద్ధారెడ్డి , గంగాధర్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ఆకుల ప్రసాదు, జాఫర్, భాష పూల నరసింహులు ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



పులివెందుల అర్బన్, సూర్య వాస్తవం : పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అజెండా లో అంశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో పులివెందులలో జగన్మోహ



న్ రెడ్డిని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తూ, గత ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి హయాంలో పాడనిధుల నుండి నిధులు వచ్చేవని ఇప్పుడు బహుశా రావచ్చు రాకపోవచ్చు, ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్ సమస్యలపై సత్వరమే కృషి చేయడం జరిగిందని, ఇప్పుడు నూతన ప్రభుత్వం ఏర్పడుతున్నప్పటికీ గతంలో మాదిరిగానే ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరు ఎటువంటి విభేదాలకు వెళ్లకుండా ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి వార్డు కౌన్సిలర్ పనిచేసే జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో 33 మంది కౌన్సిలర్లు కో ఆప్షన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ
## కడప, అనంతపురం, చిత్తూరు

# సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం

## అనంతపురంలో ముస్లిం మైనార్టీలు సంబరాలు



అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) : చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అనంతపురం నగరంలో ముస్లిం మైనార్టీలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు సలార్ భాష, ఐ .ఎమ్. ఎమ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అనంతపురం నగరంలో ముస్లిం మైనారిటీలు అందరూ కల్సికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించారని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించడంలో ముస్లిం మైనార్టీలు కీలకమని ఆయన అన్నారు. బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేస్తున్న మంత్రులకు ఎమ్మెల్యేలకు అయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ ,కాజా, గూడు సాబ్ , నూర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హెూంగార్డుకు ఘనంగా సన్మానం

## – హెూంగార్డు దంపతులను సత్కరించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) : నాలుగు దశాబ్దాలు పైబడి జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన హెూంగార్డు ఎస్ ఎ రహిమాన్ ( హెచ్ జి నంబర్ 94 )ను ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి హెూంగార్డు దంపతులకు తన ఛేంబర్లో పూలమాల వేసి...శాలువ కప్పి సత్కరించారు. 1983 సంవత్సరంలో హెూంగార్డుగా చేరి మంచి సేవలు అందించిందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ మధు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ప్రారంభం

## -రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బ్యాంక్ సిబ్బంది, వైసిపి శ్రేణులు

పులివెందుల ప్రతినిధి, సూర్య వాస్తవం : పులివెందుల పట్టణ పరిధిలో పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపాన నూతనంగా ఏర్పాటుచేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి రీజినల్ హెడ్ పి అమర్ నాథ రెడ్డి మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి ప్రసాద్ ల చేతుల మీదుగా బ్యాంకు శిల పథకాన్ని ప్రారంభించి అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి, బ్యాంకు సిబ్బందిని మరియు పులివెందుల మేనేజర్ ని అభినందిస్తూ పులివెందులలో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రారంభించడం శుభసూచికమని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో నూతనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకి ని ప్రారంభించడం శుభసూచకమని, ఖాతాదారులకు జీరో బ్యాలెన్స్ తో అకౌంట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, నెట్ బ్యాంకింగ్ సౌకర్యాలు కలవని, అదేవిధంగా కారులోనూ, హెూమ్ లోన్, గోల్డ్ లోను, అతి తక్కువ వడ్డీ రేటుకే ఖాతాదారులకు లభిస్తాయని ఈ అవకాశాలను పులివెందుల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు



# ఎంపీఆర్ డ్యాం సమగ్ర పరిశీలన

- డ్యాం, కాలువల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) : గార్లదిన్నె మండలంలోని ఎంపీఆర్ (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) డ్యాంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. బుధవారం ఎంపీఆర్ డ్యాంను పరిశీలించి డ్యాంలో నీటి నిల్వ, పూర్తిస్థాయి నీటిమట్టం, ఈ సీజన్లో ఎంత నీరు వచ్చే అవకాశం ఉంది, కాలువల పరిస్థితి, ఆయకట్టు ఎంత ఉంది, గెస్ట్ హౌస్ ల స్థితిగతులు, తదితర అన్ని రకాల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీఆర్ డ్యాం, కాలువల ఆధునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డ్యాం కింద కాలువల పరిశీలనకు అవసరమైన లస్కర్ల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డ్యాం గేట్ల మరమ్మతులు చేయించేలా చూడాలన్నారు. డ్యాం వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. డ్యాం పరిధిలో ఉన్న రెండు కాలువల కింద 77 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రతి సీజన్లోనూ పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరందిస్తున్నారా లేదా అనేది ఆరా తీసి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీఆర్ డ్యాం నుంచి గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగించాలన్నారు. డ్యాం నుంచి ఎలాంటి లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. ఈ సంవత్సరం డ్యాం కింద నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఈఈ వెంకటరమణారెడ్డి, తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, సీఐ శ్రీధర్, ఎస్సై గౌస్, డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి సోమశేఖర్ పాల్గొన్నారు.

# రాబోవు 5 ఏళ్లు ప్రజా ప్రభుత్వం

## హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు



నల్లచెరువు జూన్ 12 సూర్య వాస్తవం : రాబోవు 5ఏళ్లు ప్రజా ప్రభుత్వం ఉంటుందని మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల తెదేపా,జనసేన,బిజెపి నాయకులు బుధవారం సంబరాలు చేసుకున్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో బాణ సంచాలు పేల్చి,కేక్ కట్ చేసి,డీజే సౌండ్ లతో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఐదు ఏళ్లలో ప్రజా ప్రభుత్వం ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.గడిచిన ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని నేటితో ఆ రాక్షస పాలన నుండి ఆంధ్ర రాష్ట్రానికి విముక్తి కలిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని,కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను, హిందూపురం పార్లమెంటు ఎంపీ బీకే పార్థసారధిని అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కదిరి నియోజకవర్గం,హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక బసవన్న కట్ట వద్ద మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం,జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫైరవీలుకు ప్రయత్నాలు చేస్తున్న ఫెవికాల్ ఉద్యోగులు

రైల్వే కోడూరు , సూర్య వాస్తవం: రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎంతోకాలంగా బదిలీ అయిన కాకుండా స్థానాన్ని పదిలం చేసుకుంటున్న ఉద్యోగస్తులు నూతనంగా వచ్చిన ప్రభుత్వంలోని సంబంధిత రాజకీయ నాయకులకు అప్పుడే మొక్కుబడులు, చెల్లుబడులు చేసే ప్రయత్నంలో మమ్మురంగా, రైల్వే కోడూరు లోని ఉద్యోగస్తులు ప్రయత్నాలు చేస్తున్నారని, నియోజకవర్గంలో భారీగా వినబడుతున్నాయి. ఇంతకాలంగా ఎంతోమంది బదిలీ కాకుండా ఈ ప్రాంతంలోనే పనిచేస్తూ కదలిక లేకుండా ఉంటున్నారు. అయితే గత ఎన్నికల ఫలితాల సందర్భంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన రాజకీయ నాయకులకు పత్తాసు పలుకుతూ వారి శరణు కోరుతున్నారు. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ ప్రభుత్వం అటువంటి పైరవీలు చెల్లవని బహిరంగంగా కొంతమంది చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలో పోలీసులు, పంచాయతీరాజ్, హౌసింగ్, ఎంపీడీవో, వెలుగు తదితర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఫెవికాల్ వీరులుగానే ఉంటున్నారు. కాగా ఈ ప్రాంతానికి అలవాటుపడ్డ ఉద్యోగస్తులు భారీగా నగదు చెల్లించైనా ఈ ప్రాంతంలోనే ఉండేందుకు రాజకీయ నాయకుల శరణు కోరుతున్నారు. ఇప్పటికైనా ఫెవికాల్ వీరులను ఈ నియోజకవర్గము నుండి బయట ప్రాంతానికి వెళితే అభివృద్ధిలో ఎటువంటి లోటుబాట్లు లేకుండా జోరుగా పని సాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగబోయే బదిలీల వీరులును తప్పక మారిస్తే నియోజకవర్గంలో మంచి పరిపాలన సాగుతుందని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ముగిసిన వేసవి సెలవులు.. నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం



అన్నమయ్య, సూర్య వాస్తవం: ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు కూడా పునఃప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఒక రకమైన ఆనందంతోపాటు వారి తల్లిదండ్రుల నుంచి కూడా ఒక రకమైన బాధ్యత కూడా మొదలై వారిని వేసవి సెలవుల్లో కాపు కాచుకొని మరి వారిని ఎక్కడ వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ రావడంతో ఒక బాధ్యత తప్పిందని ప్రస్తుతం పాఠశాలలో పున ప్రారంభం కావడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా కాస్త ఉపశమనం పొందుతున్నట్లు తెలుస్తోంది.నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారం అయితే మొదటి రోజునే విద్యార్థులకు కొత్త యూనిఫారాలు బుక్స్ ఇచ్చేందుకు కూడా కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొద్ది రోజుల్లోనే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందజేయవలసిన తదితర సామాగ్రి కూడా వెను వెంటనే రావచ్చు అని విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో యూనిఫారాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం కూడా వెంటనే చర్యలు తీసుకోవచ్చునని ఉపాధ్యాయుల నుంచి తెలిసింది.

# రాష్ట్రాభివృద్ధికి నాంది



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించడం రాష్ట్రాభివృద్ధికి నాంది అని స్థానిక 10వ వార్డు నాయకులు నల్లబోతుల నాగరాజు, 11వ వార్డు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ఆరోసారి నంద్యాల వరదరాజుల రెడ్డి రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా ప్రొద్దుటూరులో 10, 11 వార్డులలో బాణసంచా పేల్చడంతో పాటు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత టిడిపి, బిజేపి, జనసేన ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు వార్డులకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుబ్బారావు మృతి పై అసత్య ప్రచారాలు సరికాదు

## – వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : సుబ్బారావు మృతి పై అసత్య ప్రచారాలు సరికాదని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నాలుగో వార్డు వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన మిత్రుడు సుబ్బారావు మృతి చెందిన బాధలో ఉంటే అతనిపై అసత్య ప్రచారాలతో కూడిన కథనాలను కొన్ని పత్రికలు వాట్సప్ గ్రూపులలో రావడం ఆవేదనకు గురి చేసిందన్నారు. సుబ్బారావు సాధారణ వ్యాపారస్తుడని, అతనికి కోట్లల్లో అప్పులు తెచ్చే శక్తి లేదని తెలిపారు. తమకు తెలిసిన మేరకు అతనికి కేవలం 45 లక్షలు అప్పులు ఉన్నాయని అలాగే ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు గెలుపు ఓటమిల లో పెట్టిన జూదం 68 లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కేవలం ఆత్మాభిమానం గల సుబ్బారావు సమాధానం చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటారని స్పష్టం చేశారు. సుబ్బారావు చనిపోతూ తన సమాచారం ఇవ్వాలని కొన్ని ఫోన్ నెంబర్లు రాస్తే అదే సూసైడ్ నోటుగా ప్రచారం చేయడం తగదు అన్నారు. ఇప్పటి వరకు 12 కోట్లకు సంబంధించి ఒకరైనా అప్పుదారుడు ఇప్పటి దాకా ఎవరూ రాలేదన్నారు. మేము ఓడిపోయామని బాధలో సుబ్బారావు తన సమస్యను మాకు చెప్పలేదనిఎన్నికల సందర్భంలో సుబ్బారావు ప్రచారం జరుగుతున్నట్లు మే 1 నుంచి పోలింగ్ తేదీ మధ్య కాలంలో ఎవరి దగ్గరైనా డబ్బులు తీసుకుని, బాండు రాయించి ఉంటే, అప్పు తీసుకుని ఉంటే ఆ వివరాలు ఆర్య వైశ్య సభ ముందుకు తెస్తే తాము ఆ అప్పు కట్టేందుకు సిద్ధం అన్నారు. ఇప్పటికైనా ఆరోపణలతో కూడిన దుష్ప్రచారం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వరుకుటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి అనిల్ కుమార్ వైసిపి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టాను కలసిన మదిరేపల్లె తెదేపా నాయకులు..!

## – ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన కారపు రెడ్డి సంజీవరెడ్డి



దువ్వూరు, సూర్య వాస్తవం : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను దువ్వూరు మండలం మదిరేపల్లె తెదేపా నాయకులు కలిశారు. బుధవారం మండల పరిధిలోని మదిరేపల్లె గ్రామానికి చెందిన మైదుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి, కారపురెడ్డి ఎల్లాలు రెడ్డి ఆధ్వర్యంలో, విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి కారపురెడ్డి ఎల్లారెడ్డి, కారపు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి దస్తగిరి రెడ్డి, ముదుమాల సురేంద్రనాథ్ రెడ్డి, చిట్టి బోయిన లక్ష్మయ్య యాదవ్ చిట్టి బోయిన గుర్రప్ప యాదవ్,కారపురెడ్డి రామాసంజీవరెడ్డి, చిట్టి బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ తదితర కార్యకర్తలు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను కలసి అబినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

# నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని ఆర్ ఎస్ యు నిరసన

## –ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్..




కడప సూర్య న్యూస్ : నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని కడప నగరం స్థానిక అప్సర సర్కిల్ ప్రాంగణంలో బుధవారంఆర్ ఎస్ యు కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించినటు వంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో67 మంది విద్యార్థులకి 720 కి 720 మార్కులు వచ్చి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయి. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుంది.దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ గా మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి. నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు. ఆర్ ఎస్ యు నాయకులు కుమార్. సందీప్. శ్యాంసుందర్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# సత్య కుమార్ కు మంత్రి పదవి దక్కడం ప్రొద్దుటూరు గర్వకారణం : ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : ప్రొద్దుటూరు వాసి అయిన సత్యకుమార్ యాదవ్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. కొత్త ప్రాంతమైన ధర్మవరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే స్థానం దక్కించుకొని అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. సత్య కుమార్ యాదవ్ కిందిస్థాయి నుండి ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని దీని వెనుక ఆయన కృషి పట్టుదల మొక్కవోని దీక్ష ఉందన్నారు. ఆయన రాష్ట్ర మంత్రి కావడం వల్ల ధర్మవరం నియోజకవర్గం తో పాటు ప్రొద్దుటూరు ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటివరకు ఎటువంటి పదవి లేకుండానే ప్రొద్దుటూరు ప్రాంతంలోని ఎన్నో సమస్యలను పరిష్కారం చేశారని, ఇప్పుడు మంత్రి పదవి ఉండడం వల్ల మరింత అభివృద్ధి చేసేందుకు ఆయనకు అవకాశం లభించిందన్నారు. సత్య కుమార్ యాదవ్ తనుకు దక్కిన మంత్రి పదవికి న్యాయం చేస్తారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాల్సిందిగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యా మందిరం అభివృద్ధి కొరకు సహాయం



పామిడి సూర్య వాస్తవం : పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ సరస్వతి విద్యా మందిరం విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తున్నందున సముద్రం కమిటీ సభ్యులు రెండవ అంతస్తు భవన నిర్మాణం చేయాలని ఉద్దేశంతో కమిటీ సభ్యులు డాక్టర్ ఆనంద్ ని విద్యాలయం కోసం మీరు ఆర్థిక సహాయం అందించాలని వెంటనే స్పందించి నా వంతు సహాయం రెండున్నర లక్షల రూపాయలు సహాయం చేస్తానని తెలియజేశారు వెంటనే విద్యాలయం కమిటీ తరపున కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విత్తన షాపులను తనికి

## -వ్యవసాయ శాఖ అధికారులు



వేంపల్లి , సూర్య వాస్తవం : వ్యవసాయ శాఖ వేంపల్లి మండలంలో ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి వెంకట సుబ్బయ్య మరియు వేంపల్లి మండల వ్యవసాయ అధికారి కె రాజేంద్ర ప్రసాద్ వారు పై అధికారుల ఆదేశాలు ప్రకారం వేంపల్లి మండలం లోని అన్ని విత్తన షాపులను తనికి చేయడం జరిగింది.. ఎక్కడా కూడా నకిలీ విత్తనాలు అమ్మరాదు అని కోరడమైనది అలాగే లైసెన్సులను,విత్తన నిల్వ రిజిస్టర్లను,స్టాక్ బోర్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది...అలాగే విధిగా విక్రయ రశీదులను రైతు లకు ఇవ్వాలి అని తెలిపారు.లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది దుకాణదారులు తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిన నీరు- పట్టించుకోని అధికారులు..!

## -ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



దువ్వూరు, సూర్య న్యూస్: మండల పరిధిలోని మనేరంపల్లె గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారిలో పాఠశాల వద్ద నీరు పూర్తిగా నిలవడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు . గత పది రోజుల నుంచి వర్షం కురుస్తున్న కారణంగా అక్కడ నాలుగు అడుగుల లోతు నీరు నిలవడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి వర్షం పడినప్పుడల్లా ఇలాగే ఉంటోందని ఆ దారిలో వెళ్లే గొల్లపల్లె, చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె మదిరేపల్లె, బాలయపల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు చూసిన పట్టించుకోలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా నీరు నిలువ లేకుండా చూడాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు.

# రాయచోటికి మొట్టమొదటిసారి మంత్రి పదవి యోగం

## -రాయచోటి చరిత్రను తిరగ రాసిన మండిపల్లి



అన్నమయ్య, సూర్య వాస్తవం: రాయచోటి మొదటి ఎమ్మెల్యే స్వాతంత్ర్య సమర యోధులు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి మొదటి స్థానికేతర ఎమ్మెల్యే రాచమల్లు ఆదినారాయణ రెడ్డి, మొదటీ సైనిక అధికారిగా పనిచేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మిన్నంరెడ్డి క్రిష్ణా రెడ్డి ఆతర్వాత మొదటి ముస్లిం ఎమ్మెల్యే ఆభిబుల్లా మహల్ అదేవిధంగా మొదటి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు , మొదటి సంపూర్ణ వ్యవసాయదారు (రైతు)కుటుంబం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మండిపల్లె నాగిరెడ్డి మొదటి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మండిపల్లె నారాయణ రెడ్డి ఆ తర్వాత మొదట నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి గడికోట శ్రీకాంత్ రెడ్డి మొదటి రాయచోటి ఎమ్మెల్యే(మండిపల్లి నాగిరెడ్డి) కుమారుడు, మరో ఎమ్మెల్యే మండిపల్లి నారాయణ రెడ్డి సోదరుడు,ఒకే కుటుంబంలో మూడో వ్యక్తిగా ఎన్నికైన ఎమ్మెల్యే ,మంత్రి పదవి పొందిన వ్యక్తి మండీపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి దీంతో అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనే కాకుండా అన్నమయ్య జిల్లాలో ఎక్కడ చూసినా అభినందనలు వెలువత్తాయి.

# పలువురు సీనియర్లకు దక్కని చోటు

విజయవాడ, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర మంత్రులుగా మూడు పార్టీలకు చెందిన వారు ప్రమాణస్వీకారం చేసారు. అయితే ఆ జాబితాలో మంత్రి పదవులను ఆశించిన పలువురు సీనియర్‌లు నిరాశే మిగిలింది. ఎందుకంటే తమకు తప్పకుండా మంత్రి పదవి దక్కుతుందని అని భావించిన పలువురు సీనియర్‌లకు తాజా జాబితాలో చోటు దక్కలేదు. వారిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అయ్యన్నపాత్రుడు, ధూళిపాళ్ల నరేంద్ర, గంటా శ్రీనివాసరావు, యరపతినేని, బొండా ఉమ, గద్దె రామ్మోహన్, బాలకృష్ణ, పరిటాల సునీత, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, కన్నా లక్ష్మి నారాయణ, జివి ఆంజనేయులు, కూన రవి తదితరులు ఉన్నారు. వీరితోపాటు అస్మిత్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి కొండ్రు మురళితోపాటు రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు కూడా అవకాశం దక్కలేదు. ఉండినుంచి గెలిచిన రఘురామకృష్ణం రాజు కూడా ఉన్నారు. అయితే స్పీకర్‌తో పాటు, డిప్యూటి స్పీకర్, విప్ పదవులు కొందరికి దక్కే ఛాన్స్ ఉంది.

# అంబరాన్ని అంటిన టిడిపి శ్రేణుల సంబరాలు



బద్వేలు, సూర్య వాస్తవం: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం బద్వేలు వ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారన్నీ తిలకీంచేందుకు టిడిపి నేతలు పెద్దలు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఎల్ఈడి స్టీల్ ఏర్పాటు చేశారు ప్రమణ స్వీకారం సందర్భంగా బద్వేలు పట్టణాలో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చుతూ సంబరాలలో మునిగితేలారు అనంతరం కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు పట్టణమంతా పశుమయం అయింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జై మంత్రి పవన్ కళ్యాణ్ జై అంటూ కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం అన్న క్యాంటీన్ ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఊహించిన రీతిలో కూటమికి మెజార్టీ రావడంతో కూటమి శ్రేణులు ఆనందంతోసంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగళరెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుమహబూబ్ బాషా బిగ్ బాస్ జీవీ సుబ్బారెడ్డి సింగసాని గురు రాజా పాటూరు నరసింహారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డి శివశంకర్ రెడ్డి రామిరెడ్డి జయ చంద్రారెడ్డి లాయర్ ప్రసాద్ భూపాల్ రెడ్డి వంకేల సుబ్బరాయుడునరసింహనాయుడు నాగభూషణం మితకాయల రమణ కాట్రాజు హుస్సేన్ పేరా కొంకుల రామకృష్ణ రవి సన్నీ బోయిన సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సేవలో వ్యవసాయ వర్సిటీ - 60 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



పులివెందుల అర్బన్, సూర్య వాస్తవం: వ్యవసాయ యూనివర్సిటీ 60 వ్యవస్థాపక దినోత్సవాన్ని పులివెందులలోని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్- రెడ్డి శేఖర్ మాట్లాడుతూ, వర్సిటీ ద్వారా అధిక దిగుడినిచ్చే వంగడాల ద్వారా రెట్కతులు అధిక ఆదాయాన్ని పొందేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి అని అన్నారు. 1964 లో హైదారాబాద్ రాజేంద్రనగర్ లో నెలకొల్పబడిన యూనివర్సిటీ ప్రస్తుతం లాం ఫారం, గుంటూరు కేంద్రంగా సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కళాశాల లోని విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి, కళాశాల అసోసియేట్ డీన్ బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్ర్యమంలో విద్యార్థి వ్యవహారాల అధికారి - డా.విజయ శంకర్ బాబు, అకడమిక్ అధికారి - డా.హరిప్రసాద్, అధ్యాపకులు-డా.శ్రీనివాసులు, డా.ప్రత్యూష, డా.రామలక్ష్మిదేవి, పరిపాలన అధికారి - లీలావతి, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో మలేరియా మాసోత్సవాలు



కాశి నాయన, సూర్య వాస్తవం: కడప జిల్లా కాశి నాయన మండల కేంద్రమైన నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం మలేరియా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోరు మామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ లో భాగంగా ఫ్రైడే డ్రై డే లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న నిటితొట్లుస్టంప్ లు ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, నీటి డ్రమ్ములు, బానలు మొదలగు నిత్యము ఉపయోగించు కొనే పరిసరాల పై శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు తెలియ పరచాలన్నరు. అలాగే ప్రతి నీటి తొట్లపై మూతలు వుండేలా జాగ్రతలు తీసుకోవాలని తెలియ చేయాలన్నారు. నివాసాల చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తెలియచేయాలని, సూచించారు ఈ నెల చివరి వరకు అన్ని గ్రామాల్లో మసోత్సవాలు నిర్వహించినిత్యం ప్రజల్లో వుంటూ ప్రజలకు దోమల పట్ల అవగాహన కల్పించి నివాస పరిసరాల్లో దోమలను నియంత్రించే విధానాలను దేమోనిస్టేషన్ చేసి దోమలు అభివృద్ధి చెందుతున్న కారణాలు చూపించి ప్రజలను మనము ఎక్కువ చైతన్య వాంతులను చేయ గలిగితే దోమల ఎదుగుదల ను ప్రజల భాగస్వామ్యంతో, నియంత్రించవచ్చునని పోరు మమిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అషా వర్కర్లు తదితర ఆరోగ్య సి బ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నేత వైవీ రామిరెడ్డికి షాక్

- నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేపట్టారని ఫిర్యాదులు
- వైవిరామిరెడ్డి కంపెనీకి 75 కోట్ల జరిమానా విధించిన అధికారులు
- ఎస్ ఎల్ వి స్టోన్ క్రషర్స్ కు షోకాజ్ నోటీసులు
- అటవీ భూముల్లో కూడా మైనింగ్ చేపట్టారని మరో ఫిర్యాదు.

నెల్లూరు సూర్య వాస్తవం: నెల్లూరు జిల్లాలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నేతలు ఎలా దోచుకున్నారో,ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటివరకు తమకు ఎదురేలేదని తమకు దురు ఎవరు వస్తారో రండి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెల్లూరు జిల్లాలో సహజ వనరులను యదేచ్చగా కొల్లగొట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వైసిపి నేతలకు మైండ్ తిరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.అదే కోవలో నెల్లూరు జిల్లాలోని రాపూరు సమీపంలో ప్రముఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వైవి రామిరెడ్డి ఎస్ఎల్ వీ స్టోన్ క్రషర్స్ ను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎస్ఎల్వీ స్టోన్ క్రషర్స్ అనేక అక్రమాలకు పాల్పడినట్టు పలువురు ఫిర్యాదు చేశారు. సుమారు 10 లక్షల టన్నుల బ్లూ మెటల్ ను అక్రమంగా మైనింగ్ చేపట్టినట్లు మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు ఫిర్యాదు రావడంతో వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్ఎల్ వీ స్టోన్ క్రషర్స్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. సుమారు 75 కోట్ల జరిమానాను విధిస్తూ, వెంటనే చెల్లించాలని షోకాజ్ నోటీసులు జారీ చేసారు. షోకాజ్ నోటీసుల జారీతో ఎస్ఎల్వి స్టోన్ క్రషర్స్ నిర్వహించే నిర్వాహకులు బెంబేలెత్తారు. నిన్నటి వరకు అధికారంలో ఉండడంతో ఒక్క అధికారికి కూడా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతున్న ఈ ప్రాంతానికి రాలేదు. కానీ అధికారం పోవడంతో పరిస్థితి తలకిందులైంది.దీనితోపాటు అదనంగా అటవీ శాఖ భూముల్లో కూడా అక్రమ మైనింగ్ చేపట్టారని మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు వీరిపై ఫిర్యాదు చేశారు. దీనిని కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వైసిపి సీనియర్ నేత ఆదాలకు అన్ని తానై ఎన్నికలు నిర్వహించిన వైవి రామిరెడ్డికి భారీ జరినామాతో పాటు మైన్స్ అండ్ జియాలజీ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మిగిలిన నేతలు వణికి పోతున్నారు.

## పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన



పోరుమామిళ్ల, సూర్య వాస్తవం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పోరుమామిళ్లలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు వేడుకలు నిర్వహించారు. జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి శీలంశెట్టి లక్ష్మీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని, కేక్ కట్ చేసి జనసేన కార్యకర్తలకు నాయకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం లభించడం ఎంతో సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ్మోహన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిజాయితీతో కూడుకున్న నాయకుడని రాష్ట్రానికి ఆయన ద్వారా మేలు జరుగుతుంది అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ శీలంశెట్టి లక్ష్మీదేవి, నగిరి రమణయ్య, రాళ్ళపల్లి ప్రసాద్రా,రామాయణపు రామమోహన్, బొల్లు వెంకటసుబ్బయ్య, షేక్ ఇమ్రాన్, సలీం, ముజాహిద్దీన్, లక్కిడి వంశీ, సగిలి వినోద్ లకిడి రామ్ చరణ్, శీలంశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

# మొగిలి ఘాట్ లో రోడ్డు ప్రమాదం

## -కారులో ఉన్న మహిళ మృతి





చిత్తూరు, సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం మొగిలి ఘాట్ నందు బుధవారం ఉదయం జరిగిన కారు ప్రమాదంలో సుదర్శి రాత్ని జైత్ర వయస్సు 33 సంవత్సరములు గల నాలుగు నెలల గర్భవతి, గుంటూరు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన ఈమె అక్కడికక్కడే మృతి చెందింది. కారు నందు ఈమె భర్త యనమల ప్రతాప్, ఈమె తల్లి కారు నందు ఉన్నారు. కారు నడుపుతున్న యనమల ప్రతాప్ నిద్రమత్తులో డివైడర్ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు ప్రమాదం జరిగిన వెంటనే చనిపోయిన సుదర్శి రాత్ని జైత్రను బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు పోలీసులు అప్పజెప్పడం జరిగింది. ఈ కేసు పై బంగారు పాల్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ యు. లక్ష్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాణస్వీకారం మహోత్సవంగా బాలయ్య బాబుతో కలిసిన హిందూపురం సీనియర్ నాయకులు



హిందూపురం సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్ర నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆంధ్ర ప్రదేశ్ కి రాజధాని కట్టిన ముఖ్యమంత్రిల చరిత్రలో నిలిచిపోతారని అంజినప్ప మక్బుల్ భాష కొనియాడారు. సీఎం చరిత్రలో నిలిచిపోతారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నిన్న ప్రమాణ స్వీకారం నాలుగవసారి చేసిన నారా చంద్రబాబు నాయుడుకు మరియు బాలయ్య నేను బాబు కి పేదలకు నేనున్నానంటూ ఆపన్న హస్తంగా నియోజకవర్గంలో ఎన్నో సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు, తన సొంత నిధులతో గత ఐదేళ్లు అన్న క్యాంటీన్ నిర్వహించిన తన సొంత నిధులతో హిందూపురం నియోజకవర్గ మొత్తం ఆరోగ్య రథం ఎంతోమంది ప్రజలకు ఆరోగ్యం నింపిన బాలయ్య బాబు కి మీకు మీరు నిండు నూరేళ్లు వర్ధిల్లు జీవితకాలం మరెన్నో పదవులు అనుభవించి, ప్రజానీకానికి మేలు చేసే విధంగా ప్రజలు మిమ్మల్ని నిత్యం ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జిల్లా అధ్యక్షులు అంజినప్ప మరియు మైనార్టీ సీనియర్ నాయకులు మక్బుల్ భాష కృతజ్ఞతలు తెలిపారు.

# సినిమా

## ఆ స్టార్ హీరోతో యమదొంగ హీరోయిన్ డేటింగ్.. మమతా మోహన్ దాస్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది హీరోయిన్ మమతా మోహన్ దాస్. ఈ సినిమాలో నెల్లూరు యాసలో నటించి మెప్పించింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళంలో భాషల్లో నటించి మెప్పించింది. తెలుగులో వరుస సినిమాలు చేస్తున్న సమయంలోనే ఈ బ్యూటీ క్యాన్సర్ బారిన పడింది. కొన్నాళ్లపాటు చికిత్స తీసుకుని చివరకు కోలుకుంది. క్యాన్సర్ తో పోరాటం తర్వాత చాలా కాలం విశ్రాంతి తీసుకున్న మమతా.. గతేడాది రుద్రంగి సినిమాతో తెలుగులోకి రీఎంట్రీ ఇచ్చింది. అలాగే మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. ప్రస్తుతంలో తమిళంలో విజయ్ సేతుపతి నటించిన మహారాజా సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఈ మూవీ జూన్ 14న రిలీజ్ కానుంది. తాజాగా మహారాజా ప్రమోషన్లలో పాల్గొంటున్న మమతా మోహన్ దాస్ తన లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంటుంది ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమతా కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన పెళ్లి గురించి యాంకర్ అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ.. "నాకు మలయాళీ చిత్రపరిశ్రమలో వచ్చిన గుర్తింపుతో చాలా సంతోషంగా ఉన్నాను. నేను పోషించిన పాత్రలకు ప్రశంసలు వచ్చాయి. అందువల్లే తమిళం, తెలుగు భాషల్లో మూవీస్ చేసే అవకాశం వచ్చింది. మలయాళీ ప్రేక్షకులు నాకు ఎప్పుడూ అండగా ఉన్నారు. బాలీవుడ్ నటుడు పంకజ్ త్రిపాఠి, గౌరీ ఖాన్ వంటి వారు నాపై ప్రశంసలు కురిపించారు" అంటూ చెప్పుకొచ్చింది. అలాగే డేటింగ్ రూమర్స్ పై స్పందిస్తూ.."గతంలో లాస్ ఏంజిల్స్ లో ఉన్నప్పుడు ఒకరిని ప్రేమించాను. కానీ మా రిలేషన్ ఎక్కువకాలం నిలవలేదు. జీవితంలో రిలేషన్ ఉండాలి. దానివల్ల వచ్చే ఒత్తిడిని మాత్రం నేను కోరుకోవడం లేదు. ఒకరి తోడు కచ్చితంగా కావాలని మాత్రం అనుకోవడం లేదు. ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నాను. భవిష్యత్తులో ఎలా ఉంటుందో తెలియదు. ప్రస్తుతం పార్ట్ నర్ కోసం వెతుకుతున్నా.. కాలంతోపాటు అన్ని విషయాలు బయటపడాల్సిందే. " అని అన్నారు.

## లంగావోణీలో రుహానీ శర్మ.. స్టన్నింగ్ లుక్స్‌తో చంపేస్తోన్న వయ్యారి..



చిలసౌ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రుహానీ శర్మ. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది ఈ సిమ్లా సుందరి. ఆ తర్వాత తెలుగులో అందం, అభినయంతో నటనకు ఆస్కారమున్న చిత్రాల్లో నటించింది. తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. మోడ్రన్ డ్రెస్ అయినా.. సంప్రదాయ లుక్ అయినా సరే అభిమానులను కట్టిపడేయం ఈ బ్యూటీకే సాధ్యం అన్నట్లుగా ఉంటుంది. తాజాగా రుహానీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. లంగావోణీలో పల్లెటూరి



అమ్మాయిగా కనిపిస్తుంది. రెండు జడలతో లంగావోణీలో మెరిసిపోతూ.. మేకపిల్లతో సరదాగాఆడుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. పల్లెటూరి అందం ఉట్టిపడేలా కనిపిస్తున్న రుహానీ శర్మ ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ మనసు దోచేస్తున్నాయి. దీంతో రుహానీ శర్మ లేటేస్ట్ ఫోటోన్ పై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం రుహానీ శర్మ మాస్క్ చిత్రంలో నటిస్తుండగా.. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది.


# ఆరోగ్యం

## ఆ అనారోగ్య సమస్యలుంటే యాలుకలు తినకూడదు..



వంటల్లో సువాసన కోసం ఉపయోగించే మసాలా దినుసులలో యాలుకలు ఒకటి. పోషకాలు సమృద్ధిగా ఉండే యాలుకలు మంచి ఫ్లేవర్ ఇవ్వడంతో పాటుగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాలుకలు మౌత్ ఫ్రెషనర్ గా కూడా ఉపయోగపడతాయి. యాలుకలలో ఉన్న బోలెడన్ని ఔషధ గుణాలు మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదపడతాయి. అంతేకాదు క్యాన్సర్ వంటి సమస్యలు రాకుండా కాపాడతాయి. యాలుకలు డిప్రెషన్ ను తగ్గిస్తాయి. పాలలో చిటికెడు యాలకుల పొడి వేసుకుని తాగితే మెటబాలిజం కూడా మెరుగుపడుతుంది. బీపీ, షుగర్ వ్యాధులను కంట్రోల్ చేసే గొప్ప గుణాలు యాలుకలకు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న యాలుకలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే యాలుకలు కొంతమందికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు యాలకులను అసలు తీసుకోకూడదని చెబుతున్నారు. యాలుకలు తీసుకోకుండా జాగ్రత్త పడవలసిన వారు ఎవరు? ఏ అనారోగ్య సమస్యలు ఉన్నవారు యాలుకలు తీసుకోకూడదు? వంటి అంశాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గర్భధారణ సమయంలో అధిక మొత్తంలో యాలకులు తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు యాలుకలు తినే అలవాటు ఉంటే కచ్చితంగా ఒకసారి వైద్యున్ని సంప్రదించాలి. అంతేకాదు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు యాలుకలను అస్సలు తీసుకోకూడదు ఒకవేళ అలాంటి వారు ఎవరైనా యాలకులను తీసుకుంటే వారికి శ్వాసకోశ సమస్యలు మరింత రెట్టింపు అవుతాయి. ఇక అలర్జీలతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. యాలుకలు అలర్జీలను మరింత పెంచి అనవసరపు ఇబ్బందులను కలిగిస్తాయి. దగ్గు సమస్యతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. అంతేకాదు బాగా వికారంగా అనిపించినప్పుడు కూడా యాలుకలు తీసుకోకూడదు. అలాంటి సమయంలో యాలుకలు తీసుకుంటే ఇబ్బంది ఎదురవుతుందని, వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ ఐదు సమస్యలు ఉన్నవారు యాలుకలకు దూరంగా ఉండడం మంచిది.

## ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!





చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్మును నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులు శుభ్రపడతాయి అని చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు. ఊపిరితిత్తులను శుభ్రం చేసుకోవాలనుకునే వారు ప్రతిరోజు ఒక చిన్న అల్లం ముక్కను ఏదో ఒక రూపంలో తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అల్లం టీ తాగినా, ఏదైనా సలాడ్లలో అల్లం ను ఉపయోగించినా, మరే రకంగా అయినా నిత్యం అల్లం తీసుకున్నా అల్లం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం కూడా మన ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తుల అనారోగ్యంతో బాధపడేవారు, ఇన్ఫెక్షన్లతో సతమతమయ్యేవారు ఈ నేచురల్ రెమెడీస్ ను ట్రై చేసి ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుకోవచ్చు.

# క్రీడలు

## రోహిత్.. ఇది టెస్టు మ్యాచ్ కాదు: కపిల్ దేవ్



టీ20 ప్రపంచ కప్‌లో టీమ్ఇండియా వరుసగా రెండు విజయాలు సాధించి 'సూపర్ – 8' దిశగా దూసుకుపోతోంది. అయితే, బుమ్రా బౌలింగ్ విషయంలో మేనేజ్‌మెంట్‌తోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ తీసుకుంటున్న నిర్ణయంపై భారత క్రికెట్ దిగ్గజాలు సునీల్ గావస్కర్, కపిల్ దేవ్ స్పందించారు. స్టార్ పేసర్ బుమ్రాతో తొలి ఓవర్ వేయించకుండా సిరాజ్‌తో ప్రారంభించడంపై అసహనం వ్యక్తంచేశారు. వికెట్ టేకర్‌ను ఆలస్యంగా తీసుకొస్తే మ్యాచ్‌పై పట్టు చేజారే అవకాశం ఉందనేది వారి అభిప్రాయం. పాక్‌తో మ్యాచ్‌లోనూ బుమ్రానే తొలి వికెట్ తీసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. "బుమ్రా మొదటి ఓవరే వేయాలి. అప్పుడే భారత్‌కు త్వరగా వికెట్ దక్కే అవకాశం ఉంటుంది. అతడిని ఐదు లేదా ఆరో బౌలర్‌గా తీసుకొస్తే.. మన చేతుల్లో నుంచి మ్యాచ్ చేజారిపోయే అవకాశం లేకపోలేదు. ఇది టెస్టు మ్యాచ్ కాదు. టీ20 ఫార్మాట్. ఎంత త్వరగా వికెట్ తీస్తే మ్యాచ్‌పై ఆధిపత్యం ప్రదర్శించే అవకాశం ఉంటుంది. ప్రత్యర్థిపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురావచ్చు. సానుకూల దృక్పథంతో ముందుకుసాగాల్సిన అవసరం ఉంది. ఒకేవేళ బుమ్రా బౌలింగ్‌ను ఆరంభించి ఓ రెండు వికెట్లు తీయగలిగితే ఇతర బౌలర్లకు మార్గం సులువవుతుంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో బుమ్రా ముందుంటాడు. అయితే, అతడు ఎక్కువకాలం కొనసాగడం కష్టమేనని భావించాం. ఎందుకంటే అతడి బౌలింగ్ యాక్షన్ అంత ప్రమాదకరం. బుమ్రా శరీరంపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తుంది. కానీ, మన అంచనాలు తప్పని బుమ్రా నిరూపించాడు. తనలో చాలా క్రికెట్ మిగిలిఉందని ప్రదర్శనతో చెప్పకనే చెప్పాడు" అని కపిల్ దేవ్ వ్యాఖ్యానించాడు. అంతకుముందు పాక్‌తో మ్యాచ్ సందర్భంగా సునీల్ గావస్కర్ కూడా బుమ్రాతో బౌలింగ్ ప్రారంభిస్తే బాగుండేదని సూచించాడు. మెరుగైన జీవితం కోసం చాలామంది విదేశాలకు వెళ్తుంటారు. అలా వెళ్లినవారిలో యూఎస్ఏ క్రికెట్ జట్టు సారథి మోనాంక్ పటేల్ కూడా ఉన్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో జట్టును విజయపథంలో నడిపిస్తున్న అతడు.. కీలకమైన భారత్‌తో మ్యాచ్‌కు సిద్ధమవుతున్నాడు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. "భారత్‌తో ఆడటం ప్రతిఒక్కరి డ్రీమ్. టీమ్ఇండియా ఆటగాళ్లు ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను నెలకొల్పారు. ఇలాంటి జట్టుతో ఆడే అవకాశం రావడం గొప్ప విషయం. నాణ్యమైన క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. అందులో ఎలాంటి రాజీ ఉండదు. నా ఫేవరెట్ క్రికెటర్ రోహిత్ శర్మ. అతడితో కలిసి టాస్ వేసే అవకాశం రావడం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన" అని మోనాంక్ వెల్లడించాడు.

## టీ20 వరల్డ్ కప్.. బంతి గెలుస్తోంది



ఐపీఎల్-17లో విపరీతమైన బాదుడు.. బ్యాటింగ్ రికార్డులు బద్దలయ్యాయి.. బౌలర్లు బిక్కుబిక్కుమన్నారు. బంతులు ఎక్కడ వేయాలో తెలియక భయపడిపోయారు! 200 స్కోర్లు ఎన్ని నమోదయ్యాయో! నెల వ్యవధిలోనే టోర్నీ మారిపోయింది! టీ20 మెగా సంబరం ప్రపంచకప్ వచ్చేసింది. అయింది కొన్ని మ్యాచ్‌లే అయినా ఎంత తేడా! బ్యాటర్లకు కష్టాలు మొదలయ్యాయి. బౌలర్ల ముఖంలో ఆనందం వచ్చింది. బౌలర్లకు కూడా తమ ఉనికిని నిరూపించుకునే అవకాశం చిక్కింది. కారణం వెస్టిండీస్, అమెరికా పిచ్‌లు పూర్తిగా బ్యాటింగ్‌కు స్వర్గధామాలు కాకపోవడమే! అందుకే ఈ కప్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లో బంతి ప్రతాపం చూపించింది. బ్యాట్‌తో సమానంగా తానూ ఉన్నానంటూ చాటుకుంది.టీ20 ప్రపంచకప్‌లో తక్కువ స్కోర్లే అవుతున్నాయ్! కానీ మ్యాచ్‌లు ఆసక్తిగా సాగుతున్నాయి. ఒక సగటు అభిమానికి ఇంతకంటే ఏం కావాలి? టీ20లు అంటే సిక్స్‌లు, ఫోర్ల మోతే కాదు ఆసక్తికరమైన మ్యాచ్‌లు కూడా అని టీ20 ప్రపంచకప్ నిరూపిస్తోంది. డ్రాప్ ఇన్ పిచ్‌లపై జరుగుతున్న మ్యాచ్‌లు భిన్నమైన ఫలితాలను ఇస్తున్నాయి. ఈసారి సగం టోర్నీ కాకముందే రెండు మ్యాచ్‌ల్లో సూపర్ ఓవర్లో రిజల్ట్ రావడమే ఇందుకు ఉదాహరణ. ముఖ్యంగా న్యూయార్క్‌లో భారత్-పాకిస్థాన్.. దక్షిణాఫ్రికా-బంగ్లాదేశ్ మ్యాచ్‌ల్లో స్వల్ప స్కోర్లే నమోదైనా రంజుగా సాగాయి. కనీసం 115 కూడా దాటని భారత్, దక్షిణాఫ్రికా జట్లు బంతితో ప్రత్యర్థి జట్లను నిలువరించి విజయాలు అందుకున్నాయి. టీ20ల్లో బాదుడుతోనే కాదు ఇలా కూడా గెలవచ్చని చాన్నాళ్లకు నిరూపించాయి. ఇప్పటివరకు 21 మ్యాచ్‌లు జరిగితే 10 మ్యాచ్‌ల్లో బంతి ప్రతాపం చూపించింది. తన ఉనికిని చాటుకుంది. వెస్టిండీస్‌లో పిచ్‌లు సహజంగానే కాస్త నెమ్మదిగా ఉంటాయి. కానీ కుదురుకుంటే బ్యాటర్లు అదరగొట్టొచ్చు. అయితే ప్రస్తుత ప్రపంచకప్‌లో పసికూనలు సైతం బౌలర్లను తెలివిగా ఉపయోగించుకుని పెద్ద జట్లను కట్టడి చేస్తున్నాయి. పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయమే ఇందుకు ఉదాహరణ. ఇక బలమైన న్యూజిలాండ్‌ను 75 పరుగులకే ఆలౌట్ చేసి అఫ్గానిస్థాన్ బంతి తడాఖా చూపించింది. ఎడాపెడా షాట్లు బాదేయడానికి అనువుగా లేని పిచ్‌ల వల్ల హిట్టర్లకు చాలా కష్టమవుతోంది. నెమ్మదిగా ఆగి వస్తున్న బంతులను ఎదుర్కొని షాట్లుగా మలచాలంటే కాస్త ఓపిక కావాలి. అలా వేచి చూసి కుదురుకున్న బ్యాటర్లు మాత్రమే సఫలం అవుతున్నారు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అటాకింగ్ చేద్దామని ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నారు. బతికించింది కాబట్టి భంగపాటు తప్పింది.

IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHADBEG - CELL - 918500425222.